


★ పంచాయతీ సవరణబిల్లు: కాలపరిమితి ఐదేళ్లకు పెంపు: రహస్య ఓటింగు: అధ్యక్షునిపై అవిశ్వాసానికి అవకాశం

★ శిస్తు హెచ్చింపుబిల్లు: సెలక్టుకమిటీ మార్పులు

★ పొట్టిపాళెం దుండగాలు: కొండయ్య తీర్మానం

ఆంధ్రశాసనసభ బడ్జెట్ సమావేశాలు దాదాపు యీవారం పూర్తి యినట్లే భావించవచ్చును. పద్దులపై చర్చలుముగిసి, అన్నీ శాసనసభ ఆమోదంపొందాయి. 29 పద్దులు చర్చించబడకుండానే స్పీకర్ దయవల్ల శాసనసభ ఆమోదించింది. ఈవారం కొన్నిబిల్లులుకూడ శాసనసభలో ప్రవేశపెట్టబడి, సెలక్టుకమిటీ పరిశీలనార్థం పంపబడ్డాయి. అదనపు శిస్తుబిల్లు సెలక్టుకమిటీచే పరిశీలింపబడి, దానిచే తిరిగి శాసనసభకు సమర్పించబడింది; ఈ బిల్లు కొన్నిమార్పులకు గురైంది. ఆర్థిక మంత్రిగారిచే అప్రోప్రియేషన్‌బిల్లు, ఈ వారంలో శాసనసభలో ప్రవేశపెట్టబడి, చర్చల అనంతరం శాసనసభచే ఆమోదింపబడింది. దీనితో శాసనసభ బడ్జెట్ సమావేశం సమాప్తిఅయింది. ఈవారం శాసనసభ సమావేశాలు మొత్తంమీద సాఫీగానే జరిగిపోయాయి. కాని భూమి శిస్తుబిల్లు రెండవపఠనం సందర్భంలో, శాసనసభ చర్చలలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

కాగా యిక వివరశాఖల పద్దులు అప్రోప్రియేషన్ తదితర బిల్లులు శాసనమండలి ఆమోదం పొందవలసివున్నవి. శాసనమండలి సమావేశాలు మళ్లీ ఈవారం ప్రారంభమయ్యాయి.

## విశుద్ధ పరిపాలన

విశుద్ధమైన పరిపాలనను కొనసాగించుటకు తనశక్తికొలది ప్రయత్నించగలనని, లోగడ తాను రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పక్షనాయకత్వానికి ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు చేసినవాగ్దానాన్ని యీవారం శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అసందిగ్ధంగా పునరుద్ఘాటించారు.

ఉన్నతపదవులలో వున్న ఉద్యోగులనేకమంది అవినీతిపరులుగా వున్న విషయం తనకు తెలుసునని పరిపాలనలో ప్రస్తుతమున్న అవినీతిని శ్రీ సంజీవరెడ్డి నివారించలేకుండా ఒప్పుకోవడం ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యగారి ప్రశంసలు సందుకోవడం గమనార్హం. విశుద్ధపరిపాలనా నిర్వహణలో తనకు తోడ్పడవలసిందిగా ప్రతిపక్షసభ్యులను

—కొరవ 6 వ పేజీలో



# గాల్‌బ్రెయిత్ రాజీనామా?

ఇండియాలో అమెరికా రాయబారిగా వున్న ఆచార్య గాల్‌బ్రెయిత్ తన పదవికి రాజీనామా యిచ్చి, అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర ఆచార్యత్వాన్ని స్వీకరించ సంకల్పించారు. శ్రీ గాల్‌బ్రెయిత్ రాయబారిగా రాకముందు ఆ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా వుంటూ, శెలవుపెట్టివచ్చారు. ఆ శెలవుకూడా అయిపోవచ్చింది.

ఇండియా–అమెరికామధ్య చాలా కాలపూర్వం వున్న సుహృద్భావ స్నేహ సంబంధాలు వృద్ధిపడి పరస్పర అవ

—కొరవ 7 వ పేజీలో

సమితులు: సమాజసేవ

# కనిగిరి కమిటీల ఎన్నిక: అధ్యక్షునివర్గం ఓటమి

## కమ్యూనిస్టులతో ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుని మిలాఖత్!

స్థాయి సంఘాల ఎన్నిక, 26 తేది. కందుకూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్వర్యంలో, అధ్యక్షుడు శ్రీ గోర్ల తిరుపతినాయుడుగారు నిర్వహించారు. అన్ని స్థాయీ సంఘాలు శ్రీ తిరుపతినాయుడుగారి వ్యతిరేక వర్గమైన శ్రీ బి. రామసుబ్బారెడ్డి వర్గానికి దక్కినవి. ఎన్నికలో శ్రీ రామసుబ్బారెడ్డి వర్గానికి 31, శ్రీ తిరుపతినాయుడు వర్గానికి 24 ఓట్లు వచ్చాయి. శ్రీ రామసుబ్బారెడ్డిగారి 31 ఓట్లలో కమ్యూనిస్టులవి 21, కమ్యూనిస్టేతరులవి 10. అంటే పేరు కాంగ్రెస్‌వాది అయిన (వీరు రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు కూడా) శ్రీ రామసుబ్బారెడ్డిది, పెత్తనం కమ్యూనిస్టులదన్నమాట. తమ వర్గీయుడుకాని కాంగ్రెస్‌వాదిని పతనం గావించుటకు కాంగ్రెస్‌వాదులే కమ్యూనిస్టులను వుపయోగపెట్టుకున్నారన్నమాట.

ఈ సమితి కో-ఆప్షన్ సామరస్యంగా జరిగింది. అధ్యక్షఎన్నిక వచ్చేవరకు పోటీ అనివార్యమై ఐదుఓట్ల మెజారిటీతో శ్రీ గోర్ల తిరుపతినాయుడు గెలిచాడు; శ్రీ రామసుబ్బారెడ్డి ఓడిపోయాడు. నేడు స్థాయి సంఘాల ఎన్నిక సమయానికి శ్రీ

—కొరవ 6 వ పేజీలో



నెల్లూరు సెంట్ జోసెఫ్స్ గరల్స్ హయ్యర్ సెకండరీ స్కూలు నూతన శాల ప్రవేశోత్సవ సందర్భంలో [illegible] ఆసీనులైవున్న బిషప్పు శ్రీ పాటర్ గారికి; ధన్యవాదములు చెప్పుచున్న ఆ సంస్థ వ్యవస్థాపకురాలు మదర్ ఇమాక్యులేట్ గారిని పై చిత్రంలో చూడవచ్చు.

# స్త్రీవిద్య

## స్వాతంత్ర్యానంతర అభివృద్ధికి శ్రీ పాటర్ ప్రశంస

[illegible] మన స్త్రీ విద్య [illegible] నుండి, మహోన్నతి [illegible] విద్యార్థినులు [illegible] విద్యాభ్యాసం సాగిస్తూ, అభివృద్ధి చెందుతున్న సెంట్ జోసెఫ్స్ గరల్స్ హయ్యర్ సెకండరీస్కూలులో సైన్సు లేబొరేటరీ, హోమ్ సైన్సు లేబొరేటరీ, [illegible] ఇంగ్లీషు మీడియం [illegible] విభాగ [illegible] భవనానికి, శ్రీ [illegible] శంకుస్థాపన చేసియున్న శ్రీ పాటర్ చే 25 తేది ఉదయం ప్రారంభోత్సవాలు గావింపబడినవి.

యూనిఫారములలో సుమారు [illegible]

—కొరవ 7 వ పేజీలో

నెల్లూరుజిల్లా హోటల్ యజమానులకు

# గొప్ప సదవకాశం

20–7–62 మొ॥ 10–1–63 వరకు

హోటలు కాఫీపొడి ప్రతి 400 గ్రాముల ప్యాకెట్టులో ఒక నిర్మలా గిఫ్టు కూపను వుంచబడును.

175 కూపన్లు యిచ్చినవారికి 1 గాడ్రేజ్ ఫోల్డింగ్ స్టీల్ కుర్చీ.

340 కూపన్లు యిచ్చినవారికి 2 గాడ్రేజ్ ఫోల్డింగు స్టీల్ కుర్చీలు.

500 కూపన్లు యిచ్చినవారికి 3 గాడ్రేజ్ ఫోల్డింగు స్టీల్ కుర్చీలు.

650 కూపన్లు యిచ్చినవారికి 4 గాడ్రేజ్ ఫోల్డింగు స్టీల్ కుర్చీలు.

750 కూపన్లు యిచ్చినవారికి 5 గాడ్రేజ్ ఫోల్డింగ స్టీల్ కుర్చీలు.

ఆ పైన ప్రతి 150 కూపన్లకు ఒక కుర్చీచొప్పున ఇవ్వబడును.

ఈ ప్రైజులన్నీ 14-1-63 నుండి 20-1-63 వరకు కూపన్లు యిచ్చి తీసుకొనిపోవలెను.

# నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు



